## మానవత్వం చాటుకున్న దొంతి శంకర్ నిరుపయోగంగా ఉన్న మిని వాటర్ ట్యాంక్ ను పునరుద్వారాధన





**డైనమిక్ న్యూస్ మాసాయిపేట్** మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ప్రక్కన ఉన్న మినీ వాటర్ ట్యాంక్ గత కొన్ని సంవత్సరాల నుండి వృధాగా ఉంది గమనించిన దొంతి శంకర్ తానే స్వయంగా ఆ ట్యాంకును శుభ్రం చేసి మిషన్ భగీరథని లను ఆ ట్యాంకు మళ్ళించాడు ఆ ట్యాంకుకు తన సొంత నిధులతో ట్యాబ్ పైప్ లైన్ ఏర్పాటు చేశాడు ఆ ట్యాంక్ ఉపయోగంలోకి రావడం వలన ఒకటో వార్డు ప్రజలకు గ్రామ పంచాయతీకి పి హెచ్ సి సబ్ సెంటర్ ఆస్పత్రి ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయానికి వేరే గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపాడు తాను చేసిన పనికి సర్పంచ్ కృష్ణారెడ్డి సెక్రటరీ రాణి మరియు గ్రామ ప్రజలు అభినందించారు

## నూతన పెన్షన్లు మంజూరు చేయాలని హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కు వినతులు



**డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్:** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన అర్హులైన వృద్ధులు వితంతువులతో మున్సిపాలిటీ కార్యాలయం హుజూర్ నగర్ లో కమిషనర్ శ్రీనివాస్ కి ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ కలిసి వృద్ధులు వితంతువులు, దివ్యాంగులు చేయూత ఆసరా పెన్షన్లకు అనేకమార్లు మున్సిపాలిటీలో దరఖాస్తులు చేసుకున్న మంజూరు కాకపోవడంతో అనేక ఇబ్బందులు బాధలు పడుతున్నారని వివరించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రీవెన్స్ డే లో నూతన చేయూత సామాజిక పెన్షన్ దారులతో దరఖాస్తులు చేయించారు. ఈ సందర్భంగా షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాల ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని అభివృద్ధి పథంలో భాగస్వాములు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తుదారులు వేముల వెంకన్న, మద్దం కనకయ్య, పి ప్రభాకర్ రెడ్డి, వుప్పుతల శ్రీను, ఎలక మాధవి, వి.సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బట్రాజులను కించపరిస్తే సహించము సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్






**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** బట్రాజులపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే సహించబోమని సూర్యాపేట జిల్లా బట్రాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు విలాస కవి రామరాజు హెచ్చరించారు. మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నిరుపేద బట్రాజ్ కుటుంబాలకు ఇండ్లు, పెన్షన్, విద్య, వైద్య వంటి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలో కూడా బట్రాజ్ కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొల్లేపల్లి రఘురామరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సరస్వతి చంద్రశేఖర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా దేనుమకొండ శేషంరాజు ఎంపికయ్యారు. ఇతర పదవులకు పలువురిని ఎన్నుకున్నారు.ఇటీవల మృతిచెందిన సభ్యులకు శ్రద్ధాంజలి ఘటించగా, కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు త్వరలో అక్రెడిటేషన్ కార్డులు

**హైదరాబాద్, డైనమిక్ న్యూస్** జర్నలిస్టుల అక్రెడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక తెలిపారు. ఈ నెల 10న జరిగే రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి కొత్త అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు.అర్హులైన జర్నలిస్టులు ఆన్లైన్‌లో వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్‌లోనే అక్రెడిటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా కమిటీ సమావేశాలు నిర్వహించి అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని వెల్లడించారు.

## సురక్షిత ఆహారం తీసుకోండి: డీఎంహెచ్‌ఓ



**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే సురక్షితమైన ఆహారం తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ డా. వెంకటరమణ సూచించారు. ఆహార భద్రతా ర్యాలీని గాంధీ పార్క్ వద్ద ప్రారంభించి, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రభాకర్ ఆహార పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు.

## నల్గొండలో 11న ఇన్నోవేషన్ పంచాయతీ



**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 11న నల్గొండ ఐటి టవర్‌లో ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల నుంచి ఆవిష్కర్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమల ఏర్పాటు, వ్యాపార అభివృద్ధిపై నిపుణుల నుంచి మార్గదర్శకత్వం లభిస్తుందని, స్టార్టప్‌లకు అవసరమైన సహకారం అందించేందుకు ఇది మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లాల నుంచి ఎక్కువ మంది ఔత్సాహికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో తదితర అధికారులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ




**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.సోమవారం వారు ఇళ్ల నిర్మాణ పనులు, మౌలిక వసతుల పురోగతిని పరిశీలించారు. మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచిస్తూ తాగునీరు, విద్యుత్, ప్లంబింగ్, రోడ్లు, డ్రైనేజ్ వంటి సదుపాయాలు పూర్తిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.లబ్ధిదారులకు నాణ్యమైన వసతులు కల్పించడంలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా మద్దతు ధర చెల్లించాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** జిల్లాలో రైతులు అమ్మే ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.సోమవారం మిర్యాలగూడలోని మహాతేజ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, గన్ని బ్యాగుల నిల్వలు మరియు బియ్యం స్టాక్‌ను పరిశీలించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు.రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కలెక్టర్, ప్రతి కొనుగోలు కేంద్రానికి రెండు నుంచి మూడు రైస్ మిల్లులను అనుసంధానం చేసి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు.రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ఆరో అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం




**నేరేడుచర్ల, డైనమిక్ న్యూస్** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఆరో అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి 11 మంది కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరిత, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదం కొట్లాట కేసు: ఇరు వర్గాలకు శిక్షలు

**కోదాడ , డైనమిక్ న్యూస్** నల్లబండగూడెం గ్రామంలో 2017లో జరిగిన భూ వివాదం కొట్లాట కేసులో కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం తీర్పు వెలువరించింది.ఒక వర్గానికి చెందిన 6 మందికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.2000 జరిమానా విధించగా, మరో వర్గానికి చెందిన 4 మందికి ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధించింది.ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు అప్పట్లో కోదాడ రూరల్ పోలీసులు కేసులు నమోదు చేసి, పటిష్టంగా దర్యాప్తు నిర్వహించారు. సాక్ష్యాధారాల ఆధారంగా కోర్టు ఈ తీర్పు వెల్లడించింది.చిన్న చిన్న వివాదాలపై చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు.

## మెదక్ లో చెట్ల తిమ్మాయిపల్లి కి చెందిన చేపూరి సాయిబాబుకు సన్మానం



**డైనమిక్ న్యూస్ మాసాయిపేట్** మెదక్ జిల్లా మోసాయిపేట్ మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామ వాస్తవుడైన చేపూరి సాయి బాబాకు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఉత్సవాల కమిటీ దళిత సంఘాల ఆధ్వర్యంలో మాసాయిపేట మండలానికి చేసిన సేవకు గాను జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ జిల్లా టీఎన్జీవో చేతుల మీదుగా శాలువ తో సన్మానం చేసి మెమెంటోను అందజేశారు

## వేణుగోపాల స్వామి ఆలయంలో శతఘటాభిషేకం ఘనంగా



**హుజూర్ నగర్ , డైనమిక్ న్యూస్** స్థానిక శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో సోమవారం వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, బాలభోగం, తీర్థప్రసాదం అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ గోదా సమేత వరాహ శ్రీ వేణుగోపాల స్వామివారికి స్నాపనము, శతఘటాభిషేకం నిర్వహించారు. రాత్రి శృంగార డోలోత్సవం (పవళింపు సేవ) నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో యజ్ఞచార్యులు, పూజారులు, ఆలయ అధికారులు, ధర్మకర్తలు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం ఘనంగా



**టేక్మాల్, డైనమిక్ న్యూస్** పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం భాగంగా టేక్మాల్ మండల కేంద్రంలో గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పార్టీలకతీతంగా ఇళ్లు మంజూరు చేయడం ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి అషిలీ విద్యాసాగర్, మజర్, కిషోర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలకు రావాలి -- బహుజన నాయకుల పిలుపు



**టేక్మాల్, డైనమిక్ న్యూస్** మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ వారి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని బహుజన నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం టేక్మాల్ మండల కేంద్రంలో జయంతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 13న జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో బాబు జగజ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ విశ్లేషకులు నలిగంటి శరత్ చామర్, అరుణ గోగులమండ ముఖ్య వక్తలుగా పాల్గొననున్నారని చెప్పారు.మండలంలోని యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరిటిక్యాల శంకరయ్య, పొట్టిపల్లి మొగులయ్య, కాశపాగ ఇమ్మయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణ బీజేపీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో స్థాపితమైన బీజేపీ, నేడు దేశవ్యాప్తంగా అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందన్నారు. “సబ్ కా సాత్, సబ్ కా వికాస్” నినాదంతో దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

